
# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 45 పేజీలు - 6 బుధవారం 08 జనవరి 2025


## 11 నుంచి 16 వరకు ఇంటర్ కాలేజీలకు సంక్రాంతి సెలవులు



తొలి అక్షరం/హైదరాబాద్, జనవరి7: రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటర్‌బోర్డు సెలవులి చ్చింది. 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించింది. కాలేజీలు తిరిగి ఈ నెల 18న పునఃప్రారంభమవుతాయని ఇంటర్‌బోర్డు కార్యదర్శి క్రిష్ణ ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెలవుల్లో ఎట్టి పరిస్థితుల్లో తరగతులు నిర్వహించొద్దని, నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే గుర్తింపును రద్దుచేస్తామని ఆయన హెచ్చరించారు.




## నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం

భూకంప తీవ్రతతో 36 మంది మృత్యువాత



## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్

తొలి అక్షరం/న్యూఢిల్లీ, జనవరి 07: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు

వివరాలు 2లో



## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్‌కు హైకోర్టు షాక్

- ఎసిబి కేసులో క్వాష్ పిటిషన్ కొట్టివేత
- విచారణకు ఎసిబికి అనుమతించిన హైకోర్టు

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి7: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు.. మంగళవారం

వివరాలు 2లో

## కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

- తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు
- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి7: బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు.



రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదా తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల

వివరాలు 2లో

## బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన పిసిసి

- ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్న మహేశ్‌కుమార్ గౌడ్




## ఎవడయ్యా మహాసభ పెట్టింది..?

2లో

- కనీసం సీఎం పేరు తెలియదా..?: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

## మరోసారి గురుకులంలో ఫుడ్ పాయిజన్

- 23 మంది విద్యార్థుల అస్వస్థత

తొలి అక్షరం/కరీంనగర్,జనవరి 7: రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పరంపర కొనసాగుతూనే ఉంది. సీఎం, మంత్రులు గురుకులాల బాట పట్టినా విద్యార్థుల హాస్టల్స్‌లో ఎలాంటి మార్పులు రావడం లేదు. రోజు రోజుకు విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతూ పిట్టల్లా రాలిపోతున్నారు. తాజాగా కరీంనగర్ పట్టణం శర్మ నగర్‌లోని మహాత్మా జ్యోతిబాఫూలే గురుకుల పాఠశాలలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి 12గంటలకు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో 19 మందిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, రాష్ట్రంలోని గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. అధికారుల



నిర్లక్ష్యంతోనే ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెస్‌చార్జీలు పెంచి, నాణ్యమైన భోజనం పెడుతున్నాక కూడా విద్యార్థులు ఎందుకు దవాఖానల పాలవుతున్నారో ప్రభుత్వం చెప్పాలని నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఓ వెలుగు వెలిగిన గురుకులాలు కాంగ్రెస్ పాలనలో మృత్యు కుహారాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్


- అంతగా డబ్బులుఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి
- కెటిఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది
- సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్
- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు



తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి7: దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి

వివరాలు 2లో

## సుప్రీంను ఆశ్రయించిన కెటిఆర్







## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

- తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం
- హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్ కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

## గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి7:** మాదాపూర్‌లోని గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నది. మంగళవారం ఉదయం నుంచి ఈ సోదాలు కొనసాగుతున్నాయి. గ్రీన్‌కో అనుబంధ సంస్థ ఏస్ నెక్స్ట్ జెన్ కంపెనీ కార్యాలయాల్లోనూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. రూ. 41 కోట్ల ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారంలో అధికారులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం, గన్నవరంలోని ఏస్ నెక్స్ట్ జెన్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి7:** ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మంగళవారం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ సర్కార్.. కేటీఆర్ కంటే ముందుగానే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

- తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం
- హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి7:** భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. దాడిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్‌కు హైకోర్టు షాక్

(మొదటి పేజీ తరువాయి)

తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్దిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్ములా-ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా -ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్దార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. ఈ కేసులో ఏసిబి వాదనలు పరిగణలోకి తీసుకున్న హైకోర్టు కొద్దిసేపటిక్రితమే కెటిఆర్ క్వాష్ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కాగా, సోమవారం ఏసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. కెటిఆర్ డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. తన లాయర్ ను ఏసిబి కార్యాలయంలోకి అనుమతించక పోవడంతో ఆయన విచారణకు హాజరవ్వకుండానే తిరిగి వెళ్లిపోయారు. దీంతో విచారణకు హాజరవ్వాలని మరోసారి ఎసిబి అధికారులు కెటిఆర్ కు నోటీసులు ఇచ్చింది.మరోవైపు, ఇదే కేసులో ఇవాళ ఈడీ విచారణ పిలవగా.. తనకు సమయం కావాలని కెటిఆర్ కోరారు. దీంతో ఆయనకు కొంత సమయం ఇస్తున్నట్లు తెలిపింది.

## కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

(మొదటి పేజీ తరువాయి)

సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో' అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,' అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

## దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుభారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ప్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగుతుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా? లేడా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహారంలో కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

## ఎవడయ్యా మహాసభ పెట్టింది..?

- కనీసం సీఎం పేరు తెలీయదా.? : ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి7:** తెలుగు మహా సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పేరు మర్చిపోయిన యాంకర్ బాలాదిత్యపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి ఎవరో తెలవని వాళ్లుయాంకర్ అవుతారా అంటూ మండిపడ్డారు. తెలుగు మహాసభలు పెట్టిన వారికి బుద్ధి లేదా, అసలు ఆ సభలు పెట్టింది ఎవరంటూ ఫైరయ్యారు. ఎంపీగా ఉన్న నేనే పేపర్లలో రాసుకుని చదువుతున్నా.. ఒక ముఖ్యమంత్రి వస్తున్నప్పుడు ఏ సీఎం వస్తున్నడో తెలియకుండా యాంకర్ చదువుతడా అని విమర్శించారు. ముఖ్యమంత్రి పేరు చెప్పకపోవడం వెనుక ఏదో కుట్ర ఉందన్నారు. అసలేం జరిగిందంటే..హైదరాబాద్ హైటెక్స్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు సీఎం రేవంత్ రెడ్డి శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని హోస్ట్‌గా వ్యవహరిస్తున్న సినీ నటుడు బాలాదిత్య ఆహ్వానించారు. అప్పుడు మన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కిరణ్‌కుమార్ గారు అంటూ ఉచ్చరించాడు. యాంకర్ నోటి నుంచి సీఎం కిరణ్‌కుమార్ అని రావడంతో సభ కింద ఉన్నవారంతా ఒక్కసారిగా కేకలు వేశారు. దీంతో తాను చేసిన తప్పును యాంకర్ గ్రహించాడు. ఆ వెంటనే తన తల పట్టుకుని స్టేజిపై నుంచి పక్కకు వెళ్లిపోయాడు. ఆ తర్వాత మళ్లీ వచ్చి తన క్షమాపణలు చెప్పాడు. సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఉచ్చరించాడు.

## నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం

- భూకంప తీవ్రతతో 36 మంది మృత్యువాత



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 07:** నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రతతో 36మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. మంగళవారం ఉదయం ఇక్కడ భూకంపం సంభవించడంతో రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.1గా రికార్డు అయింది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. ఈ విపత్తుతో ఇప్పటి వరకు సుమారు 36 మంది చనిపోయిగా.. మరో 38 మంది త్రీవంగా గాయపడినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చింది. కాగా, నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం ఏర్పడింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. దీని తీవ్రతతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ సహా పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు నెలకొన్నాయి. ఈ ప్రకంపనల ధాటికి ప్రజలు భయంతో బయటకు పరుగులు పెడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక, ఈ భూ ప్రకంపనలతో భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపై కూడా స్వల్పంగా కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, పశ్చిమ బెంగాల్, బిహార్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు తెలుస్తుంది. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ భూ ప్రకంపనలు సంభవించినట్లు టాక్. డ్రాగన్ కంట్రీలో భూకంప తీవ్రత 6.8గా నమోదు అయింది. కాగా, నేపాల్‌లో తరచూ భారీ భూకంపాలు వస్తుంటాయి. 2015 ఏప్రిల్‌లో ఇక్కడ 7.8 తీవ్రతతో భూకంపం సంభవించడంతో దాదాపు 9వేల మంది మరణించారు.

## సుప్రీంను ఆశ్రయించిన కెటిఆర్

- నేడో రేపో విచారణకు వచ్చే అవకాశం



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి7:** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ మంత్రి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు మంగళవారం కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. బీఆర్ఎస్ న్యాయవాదుల బృందం కేసును సుప్రీంకోర్టులో చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ తరఫు న్యాయవాదులు చెబుతున్నారు. ఫార్ముల-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై విచారణ చేసిన కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది, ఇవాళ తాజాగా ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. అంతేకాకుండా అంతకుముందు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దంటూ రెండుసార్లు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సైతం న్యాయస్థానం ఎత్తివేసింది. దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిచారు. మరోవైపు సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిస్తారని ముందుగానే పసిగట్టిన తెలంగాణ ప్రభుత్వం ఆయన కంటే ముందే ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉండనున్నాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు నిర్ణయం

## కుంగ్ ఫు పోటీల్లో షాద్ నగర్ ఆక్స్‌ఫోర్డ్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి07:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ అధ్యర్యంలో జరిగిన 38 వ ఆల్ ఇండియా లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ 2025 టోర్నమెంట్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన ఆక్సిఫోర్డ్ హై స్కూల్ విద్యార్థులు న్యూ పవర్ కుంపు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, హైమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో పోటీల్లో పాల్గొని స్పైరింగ్ విభాగా ల్లో ఎండీ. ఫరకన్ అలీ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు.పాఠశాల యజమాన్యం రిజ్వాన్, విద్యార్థిని సన్మానించి అభినందించారు. తండ్రి రహమాత అలీ అభిన ందించారు. తల్లిదండ్రులు పిల్లల్ని క్రీడాలో రాణించాలని కోరారు.

## కరెంట్ షాక్‌తో ఫార్మసీ విద్యార్థి మృతి

**తొలి అక్షరం/చెన్నారావుపేట,07:** మండల కేంద్రంలోని ముగ్ధంపురం జయముఖి కాలేజీలో డి ఫార్మసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న కొండల్ వాడి అవినాష్ రెడ్డి వయసు 18 కాలేజ్ ఎదురుగా ఉన్న ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం హాస్టల్ వాటర్ మోటర్ చేస్తుండగా విద్యార్థితో పనులు చేపిస్తుంటే ప్రమాదవశాస్తు కరెంట్ షాక్ గురై అవినాష్ మృతి చెందాడు. మృతుడు నిర్మల్ జిల్లా తాండూరు ఎల్వి గ్రామానికి చెందినవాడు. హాస్టల్ నిర్వాహకుడి నిర్లక్ష్యంగా విద్యార్థి మృతి చెందినట్లు విద్యార్థి తండ్రి దత్త రెడ్డి ఫిర్యాదు మేరకు హాస్టల్ నిర్వాహకుడు వివేక్ పై కేసు నమోదు చేశారు.

## మైనర్లతో పనులు చేయిస్తే చర్యలు

**తొలి అక్షరం/పాపన్నపేట జనవరి 07:** బడీడు పిల్లలు, మైనర్లను పనుల్లో చేర్చుకుంటే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆపరేషన్ స్మైల్ లో భాగంగా మండలంలో ఆపరేషన్ స్మైల్ జిల్లా సభ్యులు మంగళవారం వ్యాపార సంస్థలు, దుకాణాలు హొటళ్ళు, ఇటుక బట్టీల వద్ద తనిఖీలు నిర్వహించారు.నార్సింగిలో ఓ ఇటుక బట్టీ వద్ద ఓ బాలుడు పని చేస్తుండడాన్ని గుర్తించారు.సంబంధిత ఇటుక బట్టీ నిర్వాహకుడు, కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండలంలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.మైనర్లతో పనులు చేయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## కోటి లింగాల దేవాలయం సందర్శించిన ప్రభుత్వ విప్...

**తొలి అక్షరం/వెల్గటూర్:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో సోమవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించారు.మొదటగా కోటిలింగాల లోని కోటేశ్వర స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ,ఇరిగేషన్, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్లో పాల్గొని ఆలయ అభివృద్ధి మరియు ఇతరత్రా అంశాల పై అధికారులు వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించారాదని,ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు ఏమి ఉన్న వెంటనే పూర్తి చేయాలని ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,త్రాగునీటి సదుపాయం మరియు మరుగుదొడ్ల నిర్మాణం, వంటివి పూర్తి చేయాలని,వచ్చే భక్తులకు బట్టలు మార్చుకోవడానికి శాశ్వత షేడ్ నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,మండలానికి సంబంధించిన సాగు నీటికి విషయంలో కూడా రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఒక ప్రాంతంలో ప్రాజెక్టును ఏర్పాటు చేస్తే ఆ ప్రాంత అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులను వినియోగించడం జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు వాటిని పట్టించుకోలేదని,గత ప్రభుత్వంలో దాదాపు 20వేల కోట్ల రూపాయలతో కాళేశ్వరం లింక్ 2 నిర్మాణం ద్వారా ఇక్కడి నీటినీ సిద్దిపేటకి తరలించడం జరిగిందని,మెగా కంపెనీ యాజమాన్యానికి మేము ఒక్కటే సూచిస్తున్నామని ఈ ప్రాంతానికి సంబంధించి ప్రతి రూపాయిని ఇక్కడి అభివృద్ధికే వినియోగించాలని,అదే విధంగా ఈ ప్రాంత పారిశుధ్యం విషయంలో కూడా 2 లక్షల 99 వేల రూపాయల నిధులు మంజూరు అయి ఉన్నాయని మరో 3 లక్షల రూపాయల అవసరం ఉందని అధికారులు చెప్పడం జరుగుతుందని,దానికి నా ఏసీడీపీ నిధులనుండి 3 లక్షల రూపాయలను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీపై బిజెపి సీనియర్ నాయకుడు రమేష్ బిదూరి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైన కావు

- మండిపడ్డ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వడ్లమూడి, సురేష్



**తొలి అక్షరం/బయ్యారం(డిసెంబర్ 7):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ కీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్లమూడి, సురేష్ మాట్లాడుతూ బిజెపి నేత సీనియర్ నాయకుడు రమేష్ బిదూరి ప్రియాంక గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఢిల్లీలో కల్కజి నియోజకవర్గంలో నన్ను గెలిపిస్తే ఆ నియోజకవర్గంలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల మారుస్తానని అలా మాట్లాడటం సరికాదని,బిజెపి సీనియర్ నాయకులు మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడవలసిన అవసరం ఉంది కానీ సీనియర్ నాయకులే అలా నోటికొచ్చిన విధంగా మాట్లాడటం సరికాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్లమూడి, సురేష్ మండిపడ్డారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఖాదర్ పేట గ్రామంలో కలకొండ లక్ష్మణ మూర్తి మృతి




**తొలి అక్షరం/చెన్నారావుపేట, జనవరి 07:** చెన్నారావుపేట మండల పరిధి కాదర్ పేట గ్రామంలో విషాద సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మణమూర్తి బ్రెయిన్ డెడ్ తో మృతి చెందారు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. గ్రామంలో అందరితో కలివిడిగా, మంచి సుపరిచితుడిగా వడ్రంగి పని చేస్తూ, జీవనం సాగిస్తున్నారు. టిఆర్ఎస్ కార్యకర్తగా పనిచేస్తూ, ఆమీనాబాద్ మోడల్ స్కూల్ ఏఎంసి వైస్ చైర్మన్ గా కొనసాగుతూ ఇంతలో ఒక్కరోజే విధి వక్రీకరించి అనారోగ్య కారణాలతో ఈరోజు మంగళవారం హైదరాబాద్ హాస్పిటల్ లో తెల్లవారుజామున మృతి చెందారు. గ్రామంలో అయ్యో లక్ష్మణ అంటూ గ్రామస్తులు కంటతడి పెట్టారు. విషయం తెలుసుకున్న మండల టిఆర్ఎస్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు జక్క అశోక్ బాలినే వెంకన్న గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, అమీనాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, పార్టీ నాయకులు కూసా రవికుమార్, పెంతల బుచ్చిరెడ్డి, ఎరుకల రాజకుమార్, అరిగాల రాజు, తోట రమేష్, నిలుగొండ రవీందర్, గ్రామస్తులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతి...

- కంటికి కనిపిస్తే కతమే...



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 07:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండల కేంద్రంలో కోతుల చేష్టలతో విసికి పోతున్న, వ్యాపారులు, సామాన్య ప్రజలు, నివాస గృహాల యజమానులు , ఏమాత్రం ఆదమరిచి ఉన్న కథమే, తినే పదార్థాలు ఏవైనా కూడా కంటికి కనిపిస్తే కథమే మండల కేంద్రంలో వ్యాపారులను, విసిగిస్తున్న కోతుల గుంపు, అమ్ముకునే వాటిల్లో పండ్లు కానీ కూరగాయలు కానీ కొంత శాతం అవే ఎత్తుకుపోయి తింటున్నాయి. పండ్ల కోసం వచ్చి కొనుక్కొని పోదాం అనుకునే వారిలో




ఇదే పరిస్థితి ఎదురవుతుంది.చేతుల్లోంచి కవర్లను లాక్కెళ్ళి పోయి తింటున్నాయి. కోతులతో విసిగెత్తిపోతున్న వ్యాపారులు. నివాస గృహాలలో సైతం కోతులు చిన్న పిల్లలను, ముసలి వాండ్లని,తినే పదార్థలు చేతులలో కనబడితే కథమే పిల్లల చేతులను ఒక చేత అదిమిపెట్టి ఇంకో చేతితో ఎత్తుకుపోయి తినేస్తున్నాయి. వీలైతే కరుస్తున్నాయి. ఇండ్లలో చొరబడి విజృంభన చేస్తున్నా యి. ఈ కోతుల బెడద పోయేది ఎప్పుడు అని వ్యాపారులు,అలాగే ఇండ్ల యజమానులు వాపోతు న్నారు. అధికారులు స్పందించి ఈ కోతుల బెడద నుంచి కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మ విమర్శన చేసుకోవాలి

- రైతులను మోసం చేసింది ఎవరో ?
- రైతులు ఎవరు వారి మాట నమ్మి మోసపోవద్దు
- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణ రైతాంగాన్ని ,నర్సంపేట నియోజకవర్గం ప్రజలను ,10 సంవత్సరాలు అధికారంలో ఉండి లక్ష రూపాయలను నాలుగు దఫాలలో మాఫీ చేస్తామని, రైతులను మోసం చేసిందే, కాగా అధికారం పోయిన తర్వాత మీకు రైతులు గుర్తుకొచ్చారా? మీకు మీ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఉంటే గడచిన పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి ఏ ఒక్క రైతుకైనా రుణమాఫీ చేశారా? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఏడాదిలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిది,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . బీ ఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వరి వేస్తే ఉరి అని చెప్పి రైతులను మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో వరి వేసిన రైతులకు ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. ధరణి పేరుతో రాష్ట్రంలో అనేకమంది రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే.ఇప్పటికైనా నర్సంపేట నియోజకవర్గ రైతుల్లరా చిల్లర మాటలతో గతంలో మోసం చేసిన బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు.

## పనికర స్కూల్లో విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన ఉపాధ్యాయిని



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పనికర యు పి ఎస్ పాఠశాలలో ని విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని పి, అరుణ, సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలోని 12 మంది విద్యార్థిని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చిన్న కార్యక్రమం నా కుటుంబ సభ్యులకు చేసినట్టుగా భావన కలుగుతుందని సావిత్రిబాయి ని ఆదర్శంగా తీసుకుంటే అందరూ మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని,ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుకన్య, ఉపాధ్యాయులు కొమురవెల్లి వెంకటేశ్వర్లు, డి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీ కార్యక్రమం

- మాజీ జెడ్పిటిసి శారదా రవీందర్ వారి శ్రీకర్ ట్రేడర్స్ క్యాలెండర్



**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 7:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ వాల్లకి సంబంధించిన అటువంటి శ్రీకర్ ట్రేడర్స్ (టైల్స్ ) క్యాలెండర్ ని మరిపెడ బంగ్లా నందు ఉన్నటువంటి తెలంగాణ కార్ అసోసియేషన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అందరికీ టైల్స్ అండ్ మార్బుల్స్ మేస్త్రి ఫాష గుమ్మడేల్లి లింగమూర్తి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కార్ యూనియన్ వారు మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలెండర్ని మా కార్ యూనియన్ సభ్యులను గుర్తుపెట్టుకుని మరి అందరికీ అందించినందుకు మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు నూతన సంవత్సరంలో శ్రీకర్ ట్రేడర్స్ షాప్ మంచిగా నడిచి లాభాలు పొందాలి అన్నారు ఈ కార్యక్రమంలో మేస్త్రి పాషా గుమ్మడేల్లి లింగమూర్తి కార్ యూనియన్ ప్రెసిడెంట్ గుండగానీ వెంకన్న గుగులోతు దశ్రు దోనెపల్లి వెంకన్న బోనగిరి శ్రీకాంత్ నునావత్ సోమయ్య గుండగాని ఉపేందర్ బాసిపొంగు ఉప్పలయ్య పానుగోత్ దల్ సింగ్ పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం...





**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 7:** బిజెపి కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నామని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి శివ సాయి గౌడ్, మాజీ మండల అధ్యక్షులు చందురాజు లు సంయుక్తంగాఖండించారు.గురువారం వారు మాట్లాడుతూ ,భారతీయ జనతా పార్టీ తెలంగాణ హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ ప్రధాన కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ దుండగులు దాడి చేయడం సిగ్గు చేటాని,దాడి చేయాలని తాము తలుచుకుంటే మా నెల్లికుదురు మండల పార్టీ కార్యకర్తలు ఐదు వేల మంది చాలని హెచ్చరిస్తూ, రాజ్యాంగంపై గౌరవంతో ఆగుతున్నాం హిందూ ధర్మాన్ని పాటించేటువంటి బిజెపి కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తారని తప్ప, దాడి చేయడం మాఅభిమతం కాదని,తక్షణం సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ,క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పలేని ఎడల నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# హామీలు అమలుకు... దద్దరిల్లిన మానుకోట..!!

● సిపిఎం పార్టీ ఆద్వర్యంలో మహాధర్నా..
● మున్సిపాలిటి అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం విడనాడాలి..
● సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్..








**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్)జనవరి 7:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్థానిక సమస్యలను పరిష్కరించి,వాటి అమలుకు సిపిఎం పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన ధర్నా మానుకోట పట్టణంలో దద్దరిల్లింది.మంగళ వారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించగా మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ధర్నా ను ఉద్దేశించి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 8వ తారీకు నుండి 20వ తారీకు వరకు 12 రోజులపాటు 36 వార్డులలో 36 దళాలు వేసుకొని ఇంటింటికి సిపిఎం. సమస్యల అధ్యయనం చేయడం జరిగిందన్నారు. ప్రజల స్పందన బాగా ఉందని ఇచ్చిన హామీలు ఏది కూడా పూర్తిగా అమలు కావడం లేదని స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపాలిటీ అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనివిమర్శించారు. ముఖ్యంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నటువంటి సమస్యలు. మహబూబాబాద్ పట్టణంలో చిరు వ్యాపారులు పేదలు రోడ్ల పక్కన నేల మీద పండ్లు కూరగాయలు లాంటి చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్నారు. వీరికి తొర్రూరు బస్టాండ్ స్థలము ఓసి క్లబ్ స్థలాన్ని కేటాయించి స్ట్రీట్ వెండర్ జోన్స్ గా అభివృద్ధి పరచాలని. పట్టణంలో పేదలు గత అనేక సంవత్సరాల నుంచి ఇల్లు కట్టుకొని నివసిస్తున్న ప్రతి ఇంటికి పట్టాలు. ఇంటి నెంబర్లు .రోడ్లు సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలని మహబూ బాబాద్ మున్సిపాలిటీలో కలిసిన విలిన గ్రామాలకు ప్రత్యేక నిధులను కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని. మహబూబాబాద్ పట్టణం నుండి అంబేద్కర్ కాలనీ వరకు ఏటిగడ్డ నుండి గాంధీ పురం వరకు ఫాతిమా స్కూల్ నుండి శనిగపురం వరకు డివైడర్స్ వేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని,పట్టణ సుందరీకరణ జరగాలని. దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు. మహిళలకు 2500 రూపాయలు. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్స్ డబుల్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహబూబా బాద్ మున్సిపాలిటీ అయినందున జాతీయ ఉపాధి హామీ పథకం తీసివేయ్యడం జరిగిందని ప్రత్యామ్నాయంగా ఉపాధి హామీ పథకం లాంటి ప్రత్యేక పథకాన్ని తీసుకురావాలని కోరారు. కొత్తగా నిర్మాణం చేసిన కూరగాయల మార్కెట్ మటన్ మార్కెట్ ను వెంటనే ప్రారంభం చేయాలని. గాంధీ పార్కును మళ్ళీ యధావిధిగా పునరుద్ధరించాలని. రైల్వే గేట్ పరిసర ప్రాంతాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని,రైల్వే బ్రిడ్జి శిథిలావస్థలోఉన్నందున ఆ స్థలంలో కొత్త బ్రిడ్జిని నిర్మించాలని. పట్టణంలో మిషన్ భగీరథ పైప్లైన్ వేయనిచోట వెంటనే కొత్త పైపులైన్ వేయాలని డిమాండ్ చేశారు. లేనివిడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య. జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్. వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు దేవత్ హేమా నాయక్. చీపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. ముంజంపల్లి పూర్ణ చందర్,చాగంటి భాగ్యమ్మ. బానోతు వెంకన్న. నక్క సైదులు. ఏరియా కమిటీ సభ్యులు యమగాని వెంకన్న. ఎండి రజాక్ తోట శ్రీనివాస్. ఎస్ కే తజ్జు. బేతమల్ల విజయ .మందుల మహేందర్. తదితరులు పాల్గొన్నారు.

---

## జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్‌ను హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి..

● డిఎంజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్..



**తొలి అక్షరం/నెల్లికుదురు, జనవరి 7:** జర్నలిస్ట్ ముకేష్ చంద్రకర్ హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, డిఎం జే యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ డిమాండ్ చేశారు.అవినీతి వెలికి తీసి వార్తలు అందించిన ముఖేష్ చంద్రకర్ హత్య అత్యంత హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేస్తూ,చత్తీస్గఢ్ రాష్ట్రంలో జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య ను డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (డి ఎం జే యూ)రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ, ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ముకేశ్ చంద్రకర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్. అవినీతి,గిరిజన సమస్యలపై వార్తలు వ్రాసే వారని 'బస్తర్ జంక్షన్'ను నడుపు తున్నారని .అవినీతిని వెలికి తీసినందుకు ముకేశ్ చంద్రకర్ ను హత్య చేయడం అంటే ప్రజాస్వామ్యం ను చంపినట్లే అవుతుందని అన్నారు.హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. ఇలాంటి దుర్ఘటనలను జర్నలిస్ట్ లు,ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,మేధావులు తీవ్రంగా ఖండించాలని కోరారు.జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయం ను ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకొని మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## జయముఖి కళాశాల విద్యార్థి విద్యుత్ ఘాతంతో మృతి








**తొలి అక్షరం/నర్సంపేట,జనవరి 7:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ముగ్ధుంపురం జయముఖి కాలేజీలో డి ఫార్మసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న నిర్మల్ జిల్లా తాండూరు మండలం ఎల్వి గ్రామా నికి చెందిన కొండల్ వాడి అవినాష్ రెడ్డి (18)అకాల మరణంతో తల్లడిల్లి పోతున్న తల్లి తన కొడుకు ఎదిగి తన కుటుంబాని కి భరోసాగా ఉంటాడని భావించిన తల్లికి ఒక్కసారిగా గుండె పగిలింది.ఉన్నత చదువులుచదివి కుటుంబాన్ని పోషిస్తాడు అనే భరోసాతో కష్టపడిన తల్లికి ఒక్కసారి గా దిక్కు తోచని స్థితికి చేరుకుంది,అసలే నిరుపేద కుటుంబం పైగా కుటుంబ పెద్ద అనారోగ్య పాలవడంతో తల్లి తన చేతుల కష్టం మీద అవినాష్ నీ చదివిస్తూ పెద్ద వాన్ని చేసింది.అయితే ఉన్నత చదువుల కై నర్సంపేట నియోజక వర్గంలోని ముద్దు పురం జయముఖి కాలేజ్ లోని డి ఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్న అవినాష్ రెడ్డి ఎదురుగా ఉన్న ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నాడు అయితే హాస్టల్ నిర్వహిస్తున్న హాస్టల్ యజమాని వివేక్ కారణంగా మోటర్కు మరమ్మత్తులు చేయబోయి విద్యుత్ ఘాతంతో మృత్యువాత పడ్డాడు.అయితే విద్యుత్తు ఘాతంకి గురి అయిన విద్యార్థి అవినాష్ నీ హాస్టల్ నిర్వాహకుడు వివేక్ నిర్లక్ష్యంతో అనుభవజ్ఞ డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ల కుండా ప్రాథమిక వైద్యుడు ఆర్ఎంపి వద్దకు తీసుకువెళ్లడంతో ప్రాణం పోయిందని విద్యార్థులు, తల్లి దండ్రులు తెలియజేశారు.అయితే సదరు విద్యార్థి యొక్క మరణ వార్తను విని తల్లి నర్సంపేట లోని ప్రభుత్వ మార్చురి వద్ద రోధిస్తూ ఉన్న తీరుతో ప్రతి ఒక్కరి కంట నీరు చెమ్మగిల్లింది మరికొద్ది రోజుల్లోనే కుటుంబానికి భరోసాగా నిలుస్తాడు అనుకున్న కొడుకు ఇలా శవమై కళ్ళ ముందు ఉండడం చూసి తల్లి గుండెలు పగిలేలా ఏడ్చింది.ఏది ఏమైనా తప్పు ఎవరిదైనా కుటుంబానికి మాత్రం పెద్ద శిక్ష అని వారి ఊరికి సంబంధించిన వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తు న్నారు. అయితే ఆ నిరుపేద కుటుంబానికి బాసటగా విద్యార్థి సంఘ నాయకులు సంఘీభావం తెలపడంతో పాటు, కళాశాల యాజమాన్యం, ప్రైవేటు హాస్టల్ నిర్వాహకుడు తరఫున 50 లక్షలు నష్ట పరిహారాన్ని ప్రకటించి కుటుంబాన్ని ఆదుకోవాలని,మరియూ నిర్లక్ష్య వైఖరి వహించినటు వంటి హాస్టల్ నిర్వాహకుడు వివేకపై,మరియు అత్యధిక ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థులకు సరైన సదుపాయాలను అందించలేని ప్రైవేట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.

## గార్మి షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి

● గార్మి షరీఫ్‌తోపాటు వెంకటేశ్వర స్వామి గణపతి చిత్రపటాలను బహుకరించిన మైనార్టీ నాయకులు



**తొలి అక్షరం/నర్సంపేట, జనవరి 7 :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు మసూద్ బేగ్ నిర్వహించిన గార్మి షరీఫ్ ఉత్సవాల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గార్మి షరీఫ్ కు పుష్పాలు సమర్పించారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మసూద్ బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయూబ్ ఖాన్ ఎమ్మెల్యే మాధవరెడ్డి కి శాలువా కప్పి సత్కరించారు గార్మి షరీఫ్,వెంకటేశ్వర స్వామి, మహాగణపతుల ప్రతిమలను ఎమ్మెల్యే కి బహూకరించారు ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..భారతదేశ లౌకిక దేశమని హిందూ ముస్లిం భాయి భాయి అని సోదర భావంతో కలిసి జీవనం సాగుతుందని ఐకమత్యంతో ముందుకు సాగాలని అలాగైతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా...

● బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తొలిఅక్షరం/నర్సంపేట, జనవరి 7:** నర్సంపేట పట్టణంలోని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు.రాష్ట్రంలో ప్రజాపాలన కాస్త ప్రజా రోదనగా మారిందని,ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు.బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పాతేస్తారని హెచ్చరించారు.రేవంత్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని,దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి,బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన పోలీస్ కమిషనర్...




**తొలిఅక్షరం/వరంగల్:** మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝా అభినందించారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ సీపీ కార్యాలయంలో పరిశీలించి విద్యార్థులను అభినందించారు. పోలీస్ కమిషనర్ చిన్నారులు ప్రయత్నం అభినందనీయమని, పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## అదునాతనమైన హంగులతో ఫిష్ మార్కెట్‌ను నిర్మాణం చేయాలని మంత్రికి వినతి



**తొలిఅక్షరం/మంథని:** మంథని మున్సిపల్ అభివృద్ధి లో భాగంగా నూతన నాన్ వెజ్ మార్కెట్‌ను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టినటువంటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు. దీనిలో భాగంగా ప్రస్తుతం ఉన్న మార్కెట్‌లో మత్స్యకారుల కొరకు ఫిష్ మార్కెట్ కలిగి ఉన్నందు న కొంత మంది మత్స్య కారులు ఉపాధి పొందుతున్నారు. అందువలన ఇప్పుడు ఏర్పాటు చేయబోయే నూతన నాన్ వెజ్ మార్కెట్ లో తిరిగి ఫిష్ బిల్డింగ్ ఏర్పాటు చేసి మార్కెట్లో మరిన్ని సదుపాయాతో షెటర్స్ పెంపుదల చేయాలన్నారు. మంథని నుండి వివిధ ప్రాంతాలకు చేపలు ఎగుమతి జరిగే విధంగా ప్రణాళిక బద్దంగా ఆలోచన చేయాలని మత్స్యకారులందరి తరపున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించి అనుకున్న దానికి పదింతలు ఎక్కువగా మత్యకారులకు అభివృద్ధి ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా బోయిన్ పేట్ బ్రిడ్జి కట్ట నుండి లక్ష్మీ దేవర టెంపుల్ కట్ట వరకు చెడిపోయిన రోడ్డును పునరుద్ధరించాలని అడగడంతోనే మున్సిపాలిటీ యంత్రాంగానికి వెంటనే దిశానిర్దేశం చేసి త్వరితగతన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు మత్స్యకారుల అందరి తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మత్స్యశాఖ నాయకులు పోతరవేని అర్జున్,సబ్బని సమ్మయ్య, నరెడ్ల కిరణ్,గుండా సాగర్, సిలివేరి భూమయ్య, డిష్ రాజు, జడిగల లక్ష్మణ్ మత్స్యశాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మత్స శాఖ పరపతి సంఘం అధ్యక్షుడు పోతరవేని క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## డైరెక్టర్ "పా"ను కలిసిన ఆర్జీ-2 ఏఐటీయూసీ నాయకులు..

**తొలిఅక్షరం/8 ఇంక్లైన్ కాలనీ:** డైరెక్టర్ పా వేంకటేశ్వర రెడ్డి రామగుండం రీజియన్ వచ్చిన సందర్భంగా మన ఆర్‌జి –II ఏరియా ఏఐటీయూసీ నాయకత్వం ఎన్టీపీసీ ఇల్లందు గెస్ట్ హౌస్ లో కలసి కార్మికుల సమస్యలు గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో గోదావరిఖని నుండి సెంటనరీ కాలనీ కోల్ కారిడార్ రోడ్డు రిపేర్ చేపించాలి, 8 ఇంక్లైన్ కాలనీ డిస్పెన్సరీ లో24 గంటల డాక్టర్లలను ఏర్పాటు చేసి వైద్య సౌకర్యం మెరుగుపరచాలి, 8ఇంక్లైన్ కాలనీ కార్మిక కుటుంబాలకు సరిపడా గోదావరి వాటర్ ను సప్లై చేయాలి, ఓసిపి త్రీ లో మెరుగైన ఉత్పత్తి సాధించడానికి నూతన డోజర్లను గ్రేడర్లను అందుబాటులోకి తీసుకురావాలి, గతంలో ఇచ్చినా నోటిఫికేషన్ ప్రకారము జూనియర్ అసిస్టెంట్ ఖాళీలను వెంటనే నింపడానికి టెస్ట్ నిర్వహించి దానిలో ఫిజికల్ డిజేబులిటీ వారికి కూడా రిజర్వేషన్ కల్పించాలని అని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్జి టు బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, ఉపాధ్యక్షులు అన్నారావు, సహాయ కార్యదర్శి శాంసన్, ఆర్గనైజ్ సెక్రెటరీ రవికుమార్,ఓసీపీ –III పిట్ సెక్రెటరీ మోట పలుకుల మహేందర్, ఎస్, డి పిట్ సెక్రెటరీ రాజసాగర్, జి యం ఆఫీసు డిపార్ట్మెంట్ సెక్రటరి చిట్టంపల్లి మహేందర్, నాయకులు ధనుంజయ్, గట్టయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఐనవోలు జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయండి







**● వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి7:** ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఐనవోలు లోని శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జాతర నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలని, అంబులెన్స్లను అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేయాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు. జాతర కు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే మహిళా భక్తులకు స్నానపు గదులు, టాయిలెట్స్ సరిపోను ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. జాతర లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మినీ వెహికల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఐనవోలు జాతర ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయాలన్నారు. వీఐపీ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఆలయంలో శాశ్వత నిర్మాణాలకు నిధులు తీసుకువస్తానని, చారిత్రక ఆలయం కాబట్టి పురావస్తు అధికారులతో మాట్లాడి అభివృద్ధి కి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ కూడా ఏర్పాటైందన్నారు. మంత్రి సురేఖ తో వీడియో కాల్ ద్వారా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర అభివృద్ధికి రూ.10 కోట్లు కావాలని అన్నారు. జాతర అభివృద్ధి కి శాశ్వతంగా ఉండేలా స్నానపు గదులు, టాయిలెట్స్, తదితర పనులను చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. గత జాతర ను విజయవంతంగా నిర్వహించిన విధంగానే ఈ జాతరను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని, తాగునీటి సరఫరా లో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసే దగ్గర నీడ ఉండే విధంగా షెడ్స్ సిద్ధం చేయాలన్నారు. జాతర లో ప్లాస్టిక్ నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా దుకాణదారులకు తెలియజేయాలనీ, ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను విక్రయించి నట్లయితే జరిమానా విధించాలన్నారు. జాతర లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు, నిఘాను ఉంచాలన్నారు. వరంగల్ మేయర్ సుధారాణి మాట్లాడుతూ.. మేడారం తరువాత జరిగే పెద్ద జాతర ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర అని, జాతర ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఫాగింగ్ మిషన్ జాతర లో ఏర్పాటు చేస్తామన్నారు. చెత్త తరలింపునకు సంబంధించి డంపర్ బిన్లను అందుబాటులో ఉంచుతామన్నారు. కార్పొరేషన్ పరంగా అన్నివిధాలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి సారి ఏవిధంగానైతే విజయవంతంగా నిర్వహిస్తున్నారో ఈ జాతర ను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త తరలింపు లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఎక్కడ కూడా సమస్య లేకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ.. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున జాతర కు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని, పారిశుద్ధ్య నిర్వహణ కు సిబ్బందిని కేటాయిస్తామని, చెత్త తరలింపు కోసం స్వచ్ఛ ఆటోలను సిద్ధంగా ఉంచుతామన్నారు. కుడా తరపున కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ.. జాతర కు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలన్నారు. మున్సిపల్ శాఖ అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జాతరకు భక్తులు ఈసారి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. కుడా శాఖ ఆధ్వర్యంలో విద్యుత్తు లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కూడా ఛైర్మన్ ఎనకాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. జాతరకు కావలసిన ఏర్పాట్లను కుడా ఆధ్వర్యంలో చేపడతామని, ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సమర్పించినట్లయితే వాటిని సమకూర్చుతామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పోలీసు, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, కుడా, సంక్షేమ, విద్యుత్తు, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల గురించి వివరించారు.జాతర కు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి, టెస్కాబ్ రాష్ట్ర ఛైర్మన్ రవీందర్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ తిరుపతి, ఐనవోలు దేవస్థాన ఈవో నాగేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ), జనవరి7:** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులతో కీలక సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యాకేజ్-6 కింద ఉన్న పాలకుర్తి రిజర్వాయర్ మరియు చెన్నూరు రిజర్వాయర్ పనుల పురోగతిపై చర్చించారు. అలాగే, పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా సాగునీటి పరిస్థితి, పంటల సాగునీరు అందుబాటుపై అధికారులను ప్రశ్నించారు. పాలకుర్తి రిజర్వాయర్ మరియు చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం, నిర్వహణ, మరియు నీటి నిల్వ సామర్థ్యంపై సమగ్రంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ల పనులు పూర్తికాకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వీటిని నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి, సాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రధాన పంటల సాగునీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగునీరు నిరంతరంగా అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ఎక్కడైనా నీటి లీకేజులు, కుడిసెనుగుల సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కడైనా పనుల ప్రగతిలో ఆటంకాలు ఉంటే వాటి పరిష్కారానికి అవసరమైన ఎస్టిమేషన్లు సిద్ధం చేసి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.నిధుల కేటాయింపు కోసం తగిన ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థులు, రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ సాగునీరు మాత్రమే రైతుల ఆర్థిక స్థిరత్వానికి బలమైన ఆధారమని ఆమె వివరించారు. ప్రతి ఒక్కరికి నీటి హక్కు అందేలా, పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పనులు ఆలస్యం కాకుండా, సకాలంలో పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఉద్బోధించారు.ప్రాజెక్టుల పూర్తి స్థాయి అమలు ద్వారా సాగునీటి లబ్ధిదారులు ఎక్కువమందికి చేరేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని ఉపయోగకరంగా తీర్చిదిద్దడంలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టాలని ఆమె చెప్పారు.ఇరిగేషన్ శాఖ అధికారులు రిజర్వాయర్ల పనులు, నీటి సరఫరాపై నివేదికలను సమర్పించారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నీటి పంపిణీలో ఏదైనా సమస్య ఉంటే వాటిని త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ఈ సమీక్ష రైతుల సమస్యలను అర్థం చేసుకుని, వాటికి పరిష్కారం చూపడంలో కీలక మైలురాయిగా నిలిచింది. మార్గదర్శకతతో రాబోయే కాలంలో పాలకుర్తి నియోజకవర్గం సాగునీటి కేటాయింపుల్లో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ లు, డిఈ లు, ఏఈ లు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్ తప్పనిసరి

**● ట్రాఫిక్ రూల్స్ పాటించాలి**

**● అశ్వరావుపేటలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు: ఏఎస్ఐ యయాతి రాజు**



**తొలి అక్షరం/అశ్వారావుపేట, జనవరి 7:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేటలో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అశ్వరావుపేట ఎస్సైయయాతి రాజు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదు అన్నారు. రూల్స్ పాటించకుండా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలు బారిన పడితే మీ కుటుంబం రోడ్డున పడతాది అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్సై రాజు తెలిపారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడరాదని త్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. ఆకతాయిలు రైస్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలిపారు. ఆటోలు అధిక లోడుతో వెళ్తే ఆటోలను సీజ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు తోపాటు పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు లైనులకు దూరంగా పతంగులు ఎగురవేయాలి




**తొలి అక్షరం/జగిత్యాల, జనవరి 7 :** సంక్రాంతి పండుగ నేపథ్యంలో విద్యుత్ లైన్లకు దూరంగా ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగరవేయాలని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు, పెద్దలు సంతోషంగా పతంగులు ఎగురవేయడం ఒక సాంప్రదాయంగా వస్తుందని, వీటి కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. పతంగుల దారం విద్యుత్ వైర్లకు తగిలి షార్ట్ సర్క్యూట్ జరుగుతుందన్నారు.

## బిఆర్ఎస్ కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/టేకుమట్ల, జనవరి 07:** టేకుమట్ల గ్రామ శాఖ బిఆర్ఎస్ నూతన కమిటీ అధ్యక్షుడు గా నిమ్మల స్వామి ఏకగ్రీవంగా ఎన్నిక టేకుమట్ల టౌన్: భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాలకు మేరకు టేకుమట్ల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల నూతన బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ని ఎన్నిక చేయడం జరిగింది, టేకుమట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల స్వామి ఉపాధ్యక్షులు గా తుమ్మల నాగరాజు, మేకల మొగిలిప్రధాన కార్యదర్శి మాదారపు ప్రబాకర్, సహాయ కార్యదర్శి సరికోమ్ముల ప్రభాకర్ సంయుక్త కార్యదర్శి బూస శ్రీనుకోశాధికారి మాట్ల వెంకటేష్ కార్యవర్గ సభ్యులు:తూర్పాటి రాములు తిప్పనవేని రాజయ్య,శెట్టి మొగలి, హేమ వీరయ్య, రాం కుమారస్వామి, మచ్చ పోషలుముఖ్య సలహాదారుఆకోజు వర్దచారి, మామిడ్ల ఎల్లస్వామి, బందెల శ్రీనివాస్,మారపెల్లి రాయకొమురు, అభి రాజు ఈ సందర్భంలో టేకుమట్ల గ్రామ శాఖ నూతన అధ్యక్షుడు నిమ్మల స్వామి మాట్లాడుతూ తన ఎన్నిక కు సహకరించిన మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ టేకుమట్ల ఎంపిటిసి అది సూనిత రఘు మండల ఉపాధ్యక్షులు బోడ్డు సదానందం ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది, తన మీద నమ్మకంతో నా ఎన్నికను ఎకగ్రీవం చేసిన గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి, పోతన వేన ఐలయ్య, రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్, రెడ్డి రాజుల రాజు, మరియు టేకుమట్ల గ్రామ బీఅర్ఎస్ పార్టి ముఖ్య కార్యకర్తల పాల్గొన్నారు,

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**విద్యుత్ వినియోగదారుల సమస్యలపై పరిష్కారం**

**టిజిఎన్పిడిసిఎల్ చైర్పర్సన్ వేణుగోపాల చారి**

**తొలి అక్షరం/అశ్వారావుపేట, జనవరి 7:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట మండలం వినాయకపురం గ్రామంలో,రైతులకు న్యాయమైన విద్యుత్తు అందించటమే లక్ష్యంగా పెట్టుకున్నామని టీజీ ఎన్పీడీసీఎల్ చైర్పర్సన్ ఎన్వి వేణుగోపాల చారి అన్నారు. మంగళవారం నాడు వినాయకపురం సబ్ స్టేషన్ లో విద్యుత్ వినియోగదారుల ఫోరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రైతులు అడిగిన సమస్యలను పరిష్కరించకేందుకు సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజిఎన్ పీడీసీఎల్ నెంబర్ కె రమేష్, ఫైనాన్స్ మెంబర్ ఆర్ చరణ్ దాస్, ఇండిపెండెంట్ నెంబర్ ఎం రామారావు అశ్వారావుపేట, దమ్మపేట, వినాయకపురం,విద్యుత్ అధికారులు విద్యుత్ వినియోగదారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# 42వ రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం...

● న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన సమావేశం ● దేశంలో ఎక్కడ లేని విధంగా ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ తెచ్చిన తెలంగాణ ప్రభుత్వం ● తెలంగాణ రవాణా శాఖ పాలసీలను వివరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ● మెరుగైన రహదారి భద్రతను నిర్ధారణకు తాజా సాంకేతికతల అధ్యయనం ● డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానాన్ని ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ● వెహికల్స్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్, ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లు అమలు ● ఢిల్లీలో ఆటోమాటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను పరిశీలించిన మంత్రుల బృందం ● డ్రైవర్ల శిక్షణకై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఏర్పాటుకు నిర్ణయం ● రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స, ప్రమాదం ప్రదేశాల చుట్టూ ట్రామా కేర్





**తొలి అక్షరం/హైదరాబాద్, జనవరి 07 :** 42వ రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలోని భారత మండపంలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. కొత్త మోటార్ వెహికల్ చట్టం సవరణలు, ఈడీఏఆర్/ఐ.ఆర్.డీ వంటి రహదారి భద్రత సమస్యలు, వాహన్ సారథి, ఫేస్ లేస్ లావాదేవీలు తదితర అంశాలపై చర్చించారు. ఢిల్లీలో ఆటోమాటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను రవాణా శాఖ మంత్రుల బృందం పరిశీలించింది. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు భాగంగా ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సమావేశంలో తెలంగాణ రవాణా శాఖ అమలు చేస్తున్న పాలసీలు తదితర వాటిపై మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. వాహనం, సారథి ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 30 న జీవో తీసుకొచ్చిసారథి వాహన్ సాఫ్ట్‌వేర్‌లను అమలు చేయడానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చిందన్నారు. సారథి డేటా పోర్టింగ్‌తో పాటు డ్రైవర్ లొకేషన్‌లో సారథిని ప్రారంభించిన తర్వాత వాహనం యొక్క డేటా పోర్టింగ్‌ను ప్రారంభించాలని ఎన్ఐసీ ను అభ్యర్థించిందన్నారు. సికింద్రాబాద్ రవాణా శాఖ కార్యాలయంల పరీక్షించిన తర్వాత సారథి అప్లికేషన్ మే 2025 మొదటి వారంలో వాహన్ సారథి రాష్ట్రంలో అందుబాటులోకి వస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం గత సెప్టెంబర్ 30 బ స్క్రాపింగ్ పాలసీ తీసుకొచ్చింది. వెహికల్స్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్(ఆర్.వి.ఎస్.ఎఫ్), ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లు(ఏటీఎస్) అమలు చేయడం ద్వారా వాహనాల జీవిత కాలాన్ని దశలవారీగా తొలగించడం, రహదారి భద్రతను పెంపొందించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని ప్రోత్సహించడం, రెండు ఆర్.వి.ఎస్.ఎఫ్ కేంద్రాలు ఆమోదించబడ్డాయన్నారు. ఇతర దరఖాస్తులు పరిగణించ బడుతున్నాయన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 37 ఏటీఎస్(ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్) సౌకర్యాల కోసం 296 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానం దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. హైదరాబాద్(జీహెచ్ఎంసీ) నగర పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరుతున్నాయన్నారు. వాహనాల నుంచి వెలువడే వాయు, శబ్ద కాలుష్యం తగ్గించేందుకు, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100 శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాల వ్యవధిలో 2026 డిసెంబర్ 31 వరకు రాయితీ లు వర్తించన్నాయన్నారు. చిన్న వయస్సులోనే పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని డిపార్ట్‌మెంట్ నిర్ణయించిందన్నారు. చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుల ఏర్పాటుకు 52 పాఠశాలలు ముందుకు వచ్చాయన్నారు. ఈ జాతీయ రహదారి భద్రతా మాసంలో ఈ చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీఎంవి నిబంధనల ప్రకారం రిఫ్లెక్టివ్ టేప్‌ల అనుబంధాన్ని డిపార్ట్‌మెంట్ నిర్ధారిస్తోందన్నారు. అన్ని రవాణా వాహనాలు రిఫ్లెక్టివ్ యొక్క తయారీదారులతో అతికించబడి ఉన్నాయని నిర్ధారించుకోవడానికి టేప్‌లు, సమర్థవంతంగా పర్యవేక్షించడానికి, మెరుగైన రహదారి భద్రతను నిర్ధారించడం కోసం తాజా సాంకేతికతలను అధ్యయనం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ టూల్స్ ఉపయోగించి మహిళా ప్రయాణీకుల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి తెలంగాణలో వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ అమలు చేయబడుతుందన్నారు. వాహనాల పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయబడుతుందన్నారు. ఈ-చలాన్‌ల ఆటో జనరేషన్ ద్వారా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులను గుర్తించిందన్నారు. రాష్ట్రంలోని మొత్తం 21 డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు పారదర్శకంగా, సాంకేతికతతో నడిచే పరీక్ష కోసం ఆటోమేషన్ కోసం ప్రణాళిక చేయబడుతున్నాయన్నారు. అన్ని నమోదిత వాహనాలకు 100 శాతం హెచ్ఎస్ఆర్‌పి(హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్) ఎస్ఐఏఎం పోర్టల్ సహాయంతో 01-04-2019 కి ముందు రిజిస్టర్ చేయబడిన పాత ఉపయోగించబడిన వాహనాలపై హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్(హెచ్ఎస్ఆర్‌పి) అతికించడంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు సమర్పించబడిందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ప్రమాదం జరిగే ప్రదేశాల చుట్టూ ట్రామా కేర్ యొక్క అదనపు ఆసుపత్రుల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందన్నారు. మేడ్చల్ ప్రాంతంలో ఇటీవల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని రవాణా శాఖ సేకరించిందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్నందున డ్రైవర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్లు కొత్త ఏఐటీపీ నిబంధనలను ప్రవేశపెట్టడానికి ముందు, రాష్ట్రంలో తిరుగుతున్న ఆల్ ఇండియా టూరిస్ట్ బస్సుల నుండి ప్రభుత్వానికి సంవత్సరానికి సుమారు రూ.83 కోట్ల పన్ను ఆదాయం వచ్చేది, ప్రస్తుతం ఆల్ ఇండియా టూరిస్ట్ వాహనాల ద్వారా దాదాపు రూ.23 కోట్లు మాత్రమే అందుతోందన్నారు. తెలంగాణలో జీవిత పన్ను రేట్లు మోటారు సైకిళ్లకు 12శాతం వాహనం ధరను బట్టి కార్లకు 13 శాతం నుండి 18 శాంత వరకు ఉంటాయన్నారు. బీహెచ్ సిరీస్‌లో ప్రతిపాదించబడిన జీవిత పన్ను చాలా తక్కువగా ఉంటుంది, అంటే 12 శాతం వరకు మాత్రమే, దామాషా పన్ను కూడా 2 సంవత్సరాలు మాత్రమే వసూలు చేయబడుతుందన్నారు. 2 సంవత్సరాల తర్వాత, ప్రభుత్వ సేవ నుండి పదవీ విరమణ చేసిన వారి నుండి, ఒక ప్రైవేట్ కంపెనీ నుండి మరొక కంపెనీకి లేదా విదేశాలకు బదిలీ చేయబడిన ఉద్యోగుల నుండి పన్ను చెల్లింపును పర్యవేక్షించడం కష్టం అన్నారు. ప్రస్తుతం తాము ఎన్ఓసీ పొందిన తర్వాత ఇతర రాష్ట్రాలకు తరలించబడిన వాహనాల విషయంలో దామాషా ప్రకారం లైఫ్ టాక్స్ రీఫండ్ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

## ఢిల్లీలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన



**తొలి అక్షరం/హైదరాబాద్:** జాతీయ రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన జరుగుతున్న 42వ ట్రాన్స్‌పోర్ట్ డెవలప్మెంట్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధి విధానాలపైన రవాణా వ్యవస్థపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసారు.రోడ్డు రవాణా భద్రత పట్ల కేంద్రం అనుసరిస్తున్న సాంకేతికతను అడిగి తెలుసుకున్నారు. ఈ రవాణా వ్యవస్థపై క్షేత్ర స్థాయిలో సమీక్షరోడ్డు భద్రతా విధి విధానాలపై మంత్రి పరిశీలనఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను పరిశీలించారు. కార్యక్రమంలో రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జేటీసి రమేష్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాటారం మండల అభివృద్ధి పనుల శంకుస్థాపన



**తొలి అక్షరం/కాటారం:** మంగళవారం కాటారం మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.కాటారం మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు,అదేవిధంగా శ్రీపాద కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు, శ్రీ హర్షిత డిగ్రీ కళాశాల నుండి సినిమా హాలు వరకు రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వివేకానంద పాఠశాల నుండి అయ్యప్ప గుడి వరకు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ పనులకు లిరాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శంఖుస్థాపన చేశారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ,మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ పనులు ప్రజల అవసరాలను తీర్చడంలో కీలకంగా ఉంటాయని, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి వినతి పత్రం అందజేసిన అటో యూనియన్ జేఏస్సి



**తొలి అక్షరం/మంథని:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు ప్రతిష్టాత్మకంగా అయితే ప్రవేశపెట్టింది కానీ ఉచిత ప్రయాణానికి ఎటువంటి నియమ నిబంధనలు ప్రవేశపెట్టక వల్ల ఆటో,క్యాబ్ కార్మికులకు గిరాకి లేక రోడ్ల మీద పడ్డా ఆటో డ్రైవర్ల ను ప్రభుత్వము ఆదుకోవాలని అలాగే అధికార కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన ఆటో డ్రైవర్ కుటుంబాలు కు సంవత్సరానికి 12,000 రూపాయలు తో పాటు మా డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని కోరడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మంథని అశోక్, నియోజకవర్గ ఇన్చార్జి గడిపెల్లి శ్రీనివాస్,మంథని మండల అద్యక్షులు జంజర్ల రమేష్,ఉపాధ్యక్షులు జడిగాల రాము,ప్రధాన కార్యదర్శి తుంగళ రాజు,ముఖ్య సలహ దారులు రేపాక శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ వంగరీ సత్య నారాయణ, అధికార ప్రతినిధిగువ్వల పురుషోత్తం,కోశాధికారి దూడ పాక రాజు కార్యదర్శులు వేల్పుల సాగర్, బడికల శ్యామ్,సహాయ కార్యదర్శి పాల పుల్ల ప్రసాద్,సంయుక్త కార్యదర్శి మబ్బు తిరుపతి, ప్రచార కార్యదర్శి తిక్క సాగర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ టౌన్ వ్యాపారస్తులు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

● ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),జనవరి8:** తొర్రూర్ టౌన్ వ్యాపారస్తులు అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలనీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణం లోని ఛాంబర్ అఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండరు,డైరీ ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆవిష్కరణ చేశారు.అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...పట్టణం ను అభివృద్ధి పథం లో నడిపించడానికి వ్యాపారస్తుల సహకారం అందించాలని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు,వ్యాపారస్తులు ఈ నూతన సంవత్సరం లో ఆరోగ్యంగా ఉండాలన్నారు.వ్యాపారస్తులు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలన్నారు.అధ్యక్షులు మచ్చ సురేష్, మాట్లాడుతూ.... ఛాంబర్ అఫ్ కామర్స్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.ఆవిష్కరణకు విచ్చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ చక్రపాణి, చలువాది సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు పంజాల ఉపేందర్, రేగురి నర్సయ్య బిజ్జాల అనిల్ కుమార్, పంజాల ఉపేందర్ ,ఇమ్మడి రాంబాబు,గంజి విజయపాల్ రెడ్డి బిజ్జాల వెంకటరమణ సామరామూర్తి తోట శ్రీనివాస్ చీదర వీరన్న మిన్నకంటి శ్రీనివాస్, రేగురి శ్రీనివాస్, మద్ది భాస్కర్ చిత్రపు పురుషోత్తం,, బిజ్జాల ప్రసాద్, కాంగ్రెస్ పాటి మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమరాజ శేఖర్, వివిధ వ్యాపార వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన హనుమకొండ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ నందిపాక భాస్కర్, నేతలు

**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 7 :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం కింద ఏడాదికి ఎకరాకి 12,000 ప్రకటించడం పట్ల రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హసన్పర్తి మండల కేంద్రంలో హనుమకొండ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ నందిపాక భాస్కర్, నేతలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ..పేదలకు , రైతులకు,బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటూ.. ప్రకటించిన ఆరు గ్యారెంటెలు అమలు చేస్తూ ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం నేడు రేవంత్ రెడ్డి ఎకరానికి రూ. 12 వేలు ప్రకటించడం చాలా సంతోషకరమని వారు అన్నారు. రానున్న రోజుల్లో రైతులకు రుణమాఫీ, సబ్సిడీ లోన్లు పనిముట్లు ఇస్తూ రైతులను ఆదుకుంటుంది వారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, పార్టీ నేతలు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

